


# మనం

చిత్తూరు । తిరుపతి

సోమవారం 2 మార్చి 2026

4 పేజీలు









# తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం

- తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం

తిరుమల,మార్చి 01,మనం న్యూస్:తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో నాలుగో రోజు ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై భక్తులకు అభయమిచ్చారు.ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది.ఈ తెప్పోత్సవంలో తిరుమల చినజీయర్ స్వామి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డీప్ ఫేక్ వీడియోలుతో బీఆర్ నాయుడుని బయపెట్టలేరు

- మీ అవినీతి బండారం బయట పెడుతామని నీచ రాజకీయాలు చేస్తున్నారు
- నేను మీడియా వ్యాపరినే... నీలాగా అవినీతి పాల్పడను
- తిరుమల లో సిస్టం బాగాలేదని...మార్చ డానికి వచ్చా
- టిటిడి నీయబ్బా జాగీరు కాదు భూమన...దిగమంటే దిగేయడానికి: ఛైర్మన్ బీఆర్ నాయుడు



తిరుపతి,మార్చి 01,మనం న్యూస్:అరచేతిలో స్మార్ట్ ఫోన్ వచ్చిన తర్వాత డీప్ ఫేక్ వీడియోలపై తీవ్ర గందరగోళం నెలకుంటోంది. ఏది నిజమో.. ఏది అబద్ధమూ తెలియడం లేదు.ఫలితంగా సంబంధిత వ్యక్తి ఇమేజ్ డ్యామేజ్ అవుతోంది. ఇటీవలకాలంలో పలువురు సెలబ్రిటీలు, రాజకీయాలు ఈ ఉచ్చులో పడ్డారు. తాజాగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అలాంటి సమస్య ఎదురైంది. డీప్ ఫేక్ వీడియోలపై కొందరు సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేయడంపై సీరియస్ అయ్యారు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు. దీనిపై ఎక్స్ వేదికగా ఆయన రియాక్ట్ అయ్యారు. వ్యక్తిగతంగా తనను అప్రతిష్ట పాలు చేసేందుకు, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏ.ఐ టెక్నాలజీని ఉపయోగించుకుని తన రూపం అనుకరించే విధంగా వీడియోలు తయారు చేసి ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆ విధంగా ప్రచారం చేస్తున్న కంటెంట్ మొత్తం అసత్యమైనదని రాసుకొచ్చారు. ఇది టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు పన్నిన ప్లాన్ గా తెలిపారు. దీని వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని, వైసీపీకి చెందిన కొందరు ఈ తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని తెలిపారు. దీనిపై తాను చట్ట ప్రకారం ముందుకెళ్తానని తెలిపారు. సోషల్ మీడియాలో తనపై సాగుతున్న దుష్ప్రచారం వెనుక ఉన్న కుట్రను తేల్చాలని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ టీటీడీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న వ్యక్తులు, దుష్టశక్తులను వదిలేది లేదని తేల్చిచెప్పారు.బీఆర్ నాయుడు వీడియోలపై అటు వైసీపీ రియాక్ట్ అయ్యింది. నైతిక విలువలు ఉండి ఉంటే టీటీడీ ఛైర్మన్ పదవికి బీఆర్ నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి. అడ్డంగా దొరికిపోయి అడ్డదారుల్లో మాపై నిందలు వేస్తారా అంటూ ప్రశ్నించారు. మా హయాంలో ఎస్వీబీసీ ఛైర్మన్ పై ఆడియో క్లిప్ వెలుగులోకి రాగానే ఆయన్ని ఆ పదవి నుంచి తొలగించామని అన్నారు. సీఎం చంద్రబాబుకు ఏ మాత్రం వెంకటేశ్వరస్వామిపై గౌరవం ఉన్నా వెంటనే టీటీడీ ఛైర్మన్ పదవి నుంచి బీఆర్ నాయుడును బర్త్ రఫ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. మాపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టాలని చూసినా నిజాలు బయటకు వస్తాయని అన్నారు. పరాకామణి, లడ్డూలో ఎన్ని అసత్యాలు మాట్లాడుతున్నా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు సంబంధించి రెండు డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే.ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

### శ్రీవారిని దర్శించుకున్న
# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుర్యకాంత్




తిరుమల,మార్చి 01,మనం న్యూస్:భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుర్యకాంత్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన న్యాయ మూర్తుల బృందంతో కలిసి ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.ముందుగా మహాద్వారం వద్దకు చేరుకున్న ఆయనకు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు,ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆలయ అర్చకులతో కలిసి మేళతాళాల నడుమ, వేద మంత్రోచ్చారణతో సాంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు.దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించి శేషవస్త్రంతో సత్కరించారు.అనంతరం టీటీడీ ఛైర్మన్, ఈవోలు స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వరాహస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీ&ఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గోవింద మాల కార్యాచరణ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షులుగా గోవింద ప్రబోహానంద స్వామి.
- ప్రధాన కార్యదర్శిగా జగన్నాథం .



తిరుపతి మార్చి 1 మనం న్యూస్ : రాష్ట్రంలోని గోవింద మాల ధరించే స్వాములందరూ సమావేశమై నూతనంగా గోవింద మాల కార్యాచరణ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం తిరుపతిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ జరిగిన సమావేశంలో గోవింద మాల స్వాముల కార్యాచరణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా అధ్యక్షులుగా గోవింద ప్రబోహానంద స్వామి. అలాగే ప్రతి శనివారం శ్రీవారి భక్తులకు సేవలందించే శ్రీవారి భక్తులు ప్రధాన కార్యదర్శిగా జగన్నాథం . అలాగే గౌరవాధ్యక్షులుగా స్థానికులు గోవింద మాల గురుస్వాములు శేషయ్య , శ్రీధర్ స్వామి , కోశాధికారిగా మరియు అలాగే కార్యవర్గ సభ్యులుగా రాష్ట్రంలోని నలుమూలల నుంచి అలాగే స్థానికులుగా ప్రముఖ కళాకారులు హరి నీ అలాగే పాత్రికేయులు పాకాల కృష్ణమూర్తిని ఎన్నుకోవడం కొన్ని సంవత్సరములుగా మాలద్ధరించిన భక్తులకు స్థానికులుగా వారికి సౌకర్యాలతో పాటు సహాయ సహకారాలు అందిస్తున్న స్థానికులుగా ఎన్నుకోవడం జరిగిందిఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ గోవింద మాల ధరించిన భక్తులకు తిరుమల శ్రీవారి దర్శనానికై వైకుంఠ ఏకాదశి రోజున లేదా ద్వాదశి రోజున మాల ధరించిన భక్తులకు ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేయాలని. గోవింద మాల ధరించిన భక్తులు 41 రోజు లేదా ఇరవై ఒక్క రోజు కనీసం అంటే 11 రోజులు దీక్షబూని నిత్యం స్వామిని ప్రార్థిస్తూ గోవింద నామ స్మరణలతో గడుపుతున్న స్వాములకు దర్శన భాగ్యం కలిగించే విషయంలో అధికారులు, టీటీడీ పాలక మండలి వారు వెనకడుగు వేస్తున్నారని నిత్యం స్వామిని స్మరిస్తూ ప్రజలలో భక్తి భావం కార్యక్రమాలు తలపెడుతున్న స్వాములకు తప్పక దర్శన భాగ్యం కల్పించాలని సంకల్పం ను సాధించాలని గుర్తు చేయాలని అలాగే ప్రజలలో భక్తి భావం నింపుతూ ప్రజల మధ్య నుంచి అనేక కార్యక్రమాలు భజనలు వంటి కార్యక్రమాలు తలపెడుతున్న స్వాములకు తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఇందుమూలంగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల శ్రీకాకుళం నుంచి అలాగే విశాఖపట్నం విజయవాడ కర్నూలు కడప తిరుపతి పలుచోట్ల నుంచి గోవింద మాల గురు స్వాములు ఉన్నారు. అలాగే తిరుపతి గోవింద మాల గురు స్వాములు స్థానిక మాలధారణ ధరించిన గోవింద స్వాములు పాల్గొన్నారు.




## అనంత న్యూరో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

తిరుపతి మార్చ్ 1 మనం న్యూస్ : తిరుపతిలోని అశోక నగర్ మొదటి లైన్‌లో అనంత న్యూరో కేర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ అనంతకిరణ్ కుమార్ (న్యూరో సర్జన్) , డాక్టర్ బల్లారపు గిరిజా కుమారి (అనస్థీషియాలజిస్ట్ & హెల్త్ అండ్ ఫిట్నెస్ నిపుణులు) నిర్మించిన హస్పెటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టుడా ఛైర్మన్ మరియు డాలర్స్ గ్రూప్ అధ్యక్షులు సి. దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రజలకు సేవా దృక్పథంతో ఉత్తమ వైద్య సేవలు అందించి ప్రజల ఆరోగ్య సమస్యలు నివారించడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.అలాగే హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ అనంతకిరణ్ కుమార్ (న్యూరో సర్జన్) , డాక్టర్ బల్లారపు గిరిజా కుమారి (అనస్థీషియాలజిస్ట్ & హెల్త్ అండ్ ఫిట్నెస్ నిపుణులు) మాట్లాడుతూ మెదడు, న్యూరో స్పైన్ మరియు నర సంబంధిత వ్యాధులకు అత్యాధునిక సదుపాయాలతో 24 గంటల అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదనంగా కార్డియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిషియన్, న్యూరాలజీ, యూరాలజీ, ఈఎన్టీ, సైకియాట్రీ తదితర విభాగాల్లో సమగ్ర వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు సాధికారికంటే రాష్ట్ర సభ్యులు జగన్నాథం మాట్లాడుతూ శ్రీవారి పాదాల చెంత ప్రజలకు అత్యాధునిక సదుపాయాలతో వైద్యం అందించాలని సంకల్పంతో అనంత హాస్పిటల్ ను నిర్మించిన డాక్టర్ అనంత కిరణ్ కుమార్ మరియు డాక్టర్ బల్లారపు గిరిజా కుమారి లకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకొంటున్నానన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంఎల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం , డీఎస్పీ శ్రీనివాసులు , ప్రముఖ వైద్యులు, టిడిపి బీసీ నాయకులు జగన్నాథం, మరియు బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది మరియు ఆహ్వానితులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే నల్లారి చేతుల మీదుగా
## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

కలికిరి మార్చి 1 మనం న్యూస్ :వివిధ ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం పొంది ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న వారికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా 64 లక్షల 11 వేల 890 రూపాయల ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరైన చెక్కులను కలికిరి మండలం లోని నగిరిపల్లి లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా ధరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేదలకు ఆరోగ్య సమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు అన్ని విధాల అండగా ఉండి కష్టాల్లో ఉన్న వారికి ఆదుకోవడంతో పాటు వారి కుటుంబానికి అండగా నిలబడతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండల అధ్యక్షులు ఎస్ కే షాబుద్దీన్, కలికిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాలతీ, యూనిట్ క్లస్టర్ ఇన్చార్జ్ రమేష్ బాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు షేక్ నిజాముద్దీన్,మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, యల్లంపల్లి సహదేవరెడ్డి, మల్ రెడ్డి, మేస్త్రీ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## *అక్రమాలను తొలగించండి

- అని ప్రశ్నిస్తే టిడిపి నేతలపై ఆరోపణ చేయడం సరికాదు మాజీ సర్పంచ్ నాదముని రెడ్డి*
- అక్రమదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి ఎర్రమరాజు పల్లి గ్రామస్తులు

4 లో

# అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి

- ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్

కుప్పం మార్చి 1 మనం న్యూస్: అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందనిగతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందనిఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందిఅధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందిఅంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టింది. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5G స్మార్ట్ ఫోన్లు అందించింది.ఈ స్మార్ట్ ఫోన్ల ద్వారా గర్భిణీలు,




బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయిఅంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితం.ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురు చూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసింది.గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనేఅంగన్వాడీలకు అండగా నిలిచింది.అంగన్వాడీసెంటర్ కు టి వి ఆర్ ఓ లు , టాయిలెట్ సౌకర్యం, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులు, ఆటవస్తువులు, పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టులు, ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇచ్చాంరాష్ట్రవ్యాప్తంగా 5వేలు మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తోంది.ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్ గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుంది. అలాగే కొత్తగా 5వేలు మంది అంగన్వాడీ సహాయకులనునియమించనుందిఅంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందివేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందిరాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తోంది.ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్ళింది. వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందని అన్నారు

# పూతలపట్టులో ఘరానా మోసగాళ్లు ఉన్నారు జాగ్రత్త!

- నమ్మిన వాళ్లని నట్టేట ముంచుతున్న 10 రూపాయల వడ్డీ వ్యాపారస్తులు
- 100 కి వారానికి 10 రూపాయలు వడ్డీ

**పూతలపట్టు మార్చి 1మనం న్యూస్:**
పూతలపట్టులో ఘరానా మోసగాళ్లు ఉన్నారు జాగ్రత్తగా ఉండండి అంటూ పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు నమ్మిన వాళ్లకి వంద రూపాయలకి వారానికి పది రూపాయలు వడ్డీ తీసుకుంటూ వాళ్ల కుటుంబాన్ని సర్వనాశనం చేస్తూ వడ్డీ వ్యాపారస్తులు ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతున్నారు గతంలో ఈ వడ్డీ వ్యాపారస్తుల వల్ల అమ్మే పెళ్లి సంజీవరావుపల్లి గ్రామం నందు అధిక వడ్డీ కట్ట లేకుండా ముగ్గురు వ్యక్తులు ఉరుపోసుకుని చనిపోయిన సంఘటన ఈ మధ్యకాలంలో జరిగింది ఈ విషయం అందరికీ తెలిసిందే అలాంటి వ్యక్తులు ఇప్పుడు పూతలపట్టులో అలాంటి వడ్డీ వ్యాపారస్తులుచూడడానికి ఒక ఉద్యోగస్తులాగా కనబడుతూ ఇలాంటి దొంగ వ్యాపారాలు చేస్తూ ఎన్నో కుటుంబాలని నాశనం చేస్తూ ఉన్నారు దానికి తోడు చీటీలు పేరుతో డబ్బులు ఎగ్గొట్టి పరారైపోతున్న సంఘటన కూడా ఈ పంచాయతీలో ఎన్నో జరిగింది కొంతమంది వడ్డేపల్లి పూతలపట్టు పంచాయతీ పరిధిలో కొంతమంది చిట్టీల పేరుతో డబ్బులు వసూలు చేసుకుని చీటీలు కడతామని చెప్పి లక్షల రూపాయల పోగుచేసుకొని కోర్టులో ఐపి వేసి తప్పించుకుని కొన్ని విషయం మధ్యకాలంలో ఎన్నో జరిగింది ఐపీ వేసి వారం క్రితం పరారైన వ్యక్తిపై బజారు వీధిలో ఏ అంగిలో చూసిన ఏ రోడ్డుపై చూసిన ఇదే చర్చ ప్రజలు చర్చించుకుంటూ ఉన్నారు బజారు వీధిలో ఇదే చర్చిగా ప్రజలు చర్చించుకుంటున్నారు గత వారం రోజుల క్రితం కూడా ఒక వ్యక్తి చీటీలు పేరుతో లక్షల రూపాయలు తీసుకుని పరారైన సంఘటన కూడా అందరికీ తెలిసిన విషయమే పూతలపట్టులో రకరకాలుగా వడ్డీ వ్యాపారస్తులు కోడిపంద జాదరులు కూడా ఉన్నారు ఒక వ్యక్తి అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చుకుంటూ దానితోపాటు కర్ణాటక తమిళనాడు గోవా నుండి మద్యం తెచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు ఈమధ్యం అమ్మే వడ్డీ వ్యాపారసుడు పూతలపట్టు పోలీస్స్టేషన్ నుండి కేవలం 50 మీటర్ల పరిధిలోని రూమ్ ఉంది అతను పైన కూడా ఎవరికీ ఎన్నిసార్లు గొడవలు పడి ఒక వ్యక్తిని తన చేతిలో ఉన్న తమ్మితో పొడిచి పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసిన సంఘటన కూడా ఎన్నో జరిగింది సంఘటన కూడా ఎన్నో ఉన్నాయి ఈ విషయం ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు అదికి వడ్డీలు కట్ట లేకుండా ఎన్నో కుటుంబాలు సర్వనాశరమైన సంఘటన కూడా ఎన్నో జరిగింది ఇలాంటి సంఘటనలో జరుగుతున్న పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదు అర్థం కాని పరిస్థితి ఒక స్నేహితుడు భార్య అప్పు తీసుకుందని ఆ స్నేహితుడిని తీసుకొచ్చి ఇంట్లో బంధించి అతనికి కావలసినప్పుడు అంత భోజనం పెట్టి అతను బయటికి వదలకుండా ఒక వడ్డీ వ్యాపారస్తుడు అతన్ని నిర్బంధించాడు ఈ విషయంపై పలు ప్రజలు ఈ దుపనం వద్ద చర్చించుకుంటూ ఉన్నారు అయిన పూతలపట్టు జాతీయ రహదారి రోడ్డు నందు ఒక ఇంటిలో బంధించి ఉన్నాడు అనే బోగట్టఈ విషయమై తన భార్య వడ్డీ ఇవ్వలేదని అతనే వెళ్లి తన స్నేహితుడు తండ్రి పై తన భార్యపై పూతలపట్టు పోలీసులకు జిల్లా ఎస్పీలకు ఫిర్యాదులు కూడా చేసిన సంఘటన కూడా ఎన్నో ఉన్నాయి గత 16 రోజుల క్రితం కూడా ఆ వ్యక్తి పూతలపట్టు పోలీస్ స్టేషన్ నందు కూడా ఫిర్యాదు చేశాడు ఇలా డబ్బులు ఇచ్చి మనుషుల్ని కిడ్నాప్ చేసి ఇంట్లో పెట్టుకుని వాళ్ళ కుటుంబాల్ని నాశనం చేస్తున్న వారిపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజలు భావిస్తున్నారు పూతలపట్టులోచిన్న చిన్న దుకాణదారులే వడ్డీలకు డబ్బులు తీసుకుని కుటుంబాలను సర్వనాశనం చేసుకుని ఉంటున్నారు అధిక వడ్డీ వ్యాపారస్తుల నుండి అవసరానికి డబ్బులు తీసుకుని వాళ్ళ కుటుంబం నాశనం అవ్వడానికి కారణమవుతున్న వడ్డీ వ్యాపారస్తులపై పోలీసు అధికారులు తమ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు. (పార్ట్ వన్) తరువాయి భాగం రేపటి సంచికలో

# పూతలపట్టులో మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం

- బేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాదిగ నేతలు:

పూతలపట్టు మార్చి 1మనం న్యూస్:పూతలపట్టు నియోజకవర్గ కేంద్రం లో ఆదివారం ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా"బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి

**పూలమాల వేసి నివాళులు అర్పించారు**

అనంతరం అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో పోరాటాలలో జాతికి 100 తరాల భవిష్యత్తునీ అందించడం కోసం ముందుండి




ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసి అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముటుకూరు గోపాల్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు

పూతలపట్టు నియోజకవర్గం ఎం ఎస్ పి,ఇంచార్జి పులియాలం ఉమాపతి మాదిగ శివకుమార్ పూతలపట్టు నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్ఇంచార్జి యనమల మంద కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పూతలపట్టు సీనియర్ నాయకులు సురేంద్ర మాదిగ, ఎం ఎస్ పిచిత్తూరు నియోజకవర్గం ఇంచార్జి రమణ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాదిగ, జయరామయ్య మాదిగ, ఎం ఆర్ పి ఎస్ యువ నాయకులు శ్రీకర్ మాదిగ, ఆర్య మాదిగ,మణి మాదిగ, భాస్కర్ మాదిగ మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేశారు.

# ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండపై పెరిగిన భక్తుల రద్దీ.

చౌడేపల్లి మార్చి ఒకటి మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దు జరిగింది రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక తమిళనాడు తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో బోయకొండ భక్త జనసంద్రమైంది ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో బోయకొండ గంగమ్మకు విశేష అభిషేకము అలంకరణ గావించారు పెద్ద భోగము చిన్న భోగము తదితర ప్రాంతాలలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో పలు ఏర్పాటులను నిర్వహించారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారుశక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాన్ని ఈనెల 3న మూసివేస్తున్నట్లు ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు ఈనెల 3న మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి చంద్రగ్రహణం ఉంటుందని ఈ సందర్భంగా ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమ్మవారి ఆలయాన్ని తెరచి ఉంచుతామని తర్వాత మూసివేస్తున్నట్లు ఆయన తెలిపారు నాలుగున





మరుసటి రోజున బుధవారం ఉదయాన్నే ఆలయ శుద్ధి గంగమ్మకు అభిషేకం అనంతరం యధావిధిగా భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వివరించారు ఈ అసౌకర్యాన్ని భక్తులు గుర్తించి సహకరించాలని కోరారు

# రాళ్ళబూదుగూరులో సాయిరాం

యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెం ట్యాంతిపురం మండలం మార్చి 1 మనం న్యూస్ శాంతిపురం మండల పరిధిలోని రాళ్ళబూదు గూరు లో సాయిరాం యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా పిఎంకే హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని.ప్రతి ఒక్కరు చదువుతో పాటు ఉద్యోగంతో పాటు క్రీడల కూడా ఆడాలని పిలుపు నిచ్చారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్ మొదటి బహుమతి కిరణ్ బ్రదర్స్ రూ 20,000/- అందుకొన్నారు నగదు బహుమతి రాళ్ళబూదు



గూరు చెందిన గణేష్ స్పాన్సర్ చేశారు. 2వ బహుమతి ఆర్గనైజర్ టీం గెలుపొందగా రూ. 10,000 టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ టిడిపి నేత చంద్రశేఖర్ అందించారు. 3వ బహుమతి ఈటిటి బ్లాక్ కేజీఎఫ్ గెలుపొందగా రూ. 5000/- మరియు ట్రోఫీని సాయి రామ్ యూత్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రెస్కో డైరెక్టర్ బసవరాజ్ , శ్రీనివాస్ రెడ్డి , పి ఎం రాము గోపీనాథ్,భాస్కర్ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ

- నివాళులుపద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు

కుప్పం మార్చి 1 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి మార్చి 1 అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని కుప్పం నియోజకవర్గ కో ఇన్చార్జ్ వెంకటేష్ మాదిగ, మండల అధ్యక్షులు ఎ కె రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో కుప్పం నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరులైన వీరులకు ఘనంగా నివాళులు అర్పించినారు ఎస్సీ వర్గీకరణ హక్కు కోసం అహర్నిశలు పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ



పుష్పాంజలి ఘటించారుఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ పాలుగొని మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జరిగిన ప్రతి ఉద్యమం వెనుక అమరుల రక్తసాక్ష్యం ఉందని, వారి త్యాగాలను ఎప్పటికీ మరవలేమని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ సాధనమే వారికి నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం మరింత ఉద్ధృతం చేస్తామని, రాజ్యాధికార సాధన వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రామకుప్పం మండల ఇంచార్జ్ గోవిందప్ప మాదిగ, రామకుప్పం మండల అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు జయప్ప మాదిగ, మాదిగ యువసేన అధ్యక్షులు పాలని మాదిగ, శంకర్ మాదిగ, సురేష్ మాదిగ పాల్గొని అమరవీరుల ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## తిరుపతిగంగమాంబ దేవస్థానం అమ్మవారికి వెండి వితరణ కార్యక్రమంలో ప్రేమ సిద్ధప్ప

కుప్పం మార్చి 1 మనం న్యూస్: కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం నందు అమ్మవారికి వెండితో సుమారు 30 కేజీలు, 4 అడుగుల వెడల్పుతో 9 తలల నాగ పడగలు చేయించాలని దైవ సంకల్పం అయినది ప్రేమ సిద్ధప్ప , దొడ్డ మనహళ్లి బెంగళూరు వారు తమ వద్ద ఉన్న 108 గ్రాముల పాత



వెండిని అమ్మవారికి సమర్పించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ తిరుపతి గంగమ్మచైర్మన్ బి ఎం కెరవిచంద్రబాబు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా టిటిడి స్థానికాలయాల మూత

తిరుపతి(టిటిడి),మార్చి 01,మనం న్యూస్ :చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం తిరుపతి, పరిసర ప్రాంతాల్లోని టిటిడి స్థానికాలయాలను మార్చి 3వ తేది మూసివేస్తారు. తిరిగి మార్చి 3వ తేది రాత్రి ఆలయాల తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.మార్చి 3వ తేది మంగళవారం మధ్యా హ్నం 3.20 నుండి సాయంత్రం 6.47 గంటలవరకు చంద్రగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయం, శ్రీ శ్రీనివాస ఆలయాలను మంగళ వారం ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు తలుపులు తెరుస్తారు. శుద్ధి, పుణ్యాహవచనం ఇతర కైంకర్యాల అనంతరం సర్వదర్శనానికి అనుమతిస్తారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 తెరిచి, శుద్ధి, పుణ్యాహవచనం ఇతర కైంకర్యాల అనంతరం రాత్రి 9 గంటలకు సర్వదర్శనానికి అనుమతిస్తారు. శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, తిరుపతిలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయం, అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామివారి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు ఆలయం తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. నారాయణవనంలోని శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామి, కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి, నాగలాపురంలోని శ్రీ వేదనారాయణ స్వామి, బుగ్గలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి, సత్రవాడలోని శ్రీ కరివరదరాజస్వామి ఆలయం, నగరిలోని శ్రీ కరియమాణిక్యస్వామి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేసి, రాత్రి 7:30 గంటలకు తెరుస్తారు. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం తదితర సేవల అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయం, వాయల్పాడులోని శ్రీ పట్టాభిరామస్వామి ఆలయం, కోసువారిపల్లిలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆల యాల ను ఉదయం 9 గంటలకు మూసివేసే రాత్రి 7:30 గంటలకు ఆలయం తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు

## కుప్పంలో ఘనంగా ప్రారంభమైన శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమాంబ షికారి ఉత్సవం..



కుప్పం మార్చి 1 మనం న్యూస్:కుప్పం కొత్తపేటలో నెలకొని ఉన్న శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమాంబ షికారి ఉత్సవం ఊరేగింపు ఘనంగా మొదలైంది..ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శివకుమార్ మాట్లాడుతూ. తమ పూర్వీకుల నుండి తరతరాలుగా అనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం మార్చ్ నెలలో అమ్మవారి వివిధ పుష్పాలతో ఘనంగా అలంకరించి డప్పు ,మేళవాయిద్యాలతో షికారి ఉత్సవం ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.షికారి ఉత్సవం ఊరేగింపు జరిగిన మరుసటి నెల ఏప్రిల్ 5న అమ్మవారి జాతర కోడి కట్టి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.. శ్రీ ప్రసన్న పెద్దపల్లి అమ్మవారి జాతరకు చుట్టూ పక్కనున్న ప్రజలే కాకుండా. పక్క రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక నుండి ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో భక్తులు జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు..

## బోయకొండ పై ఏర్పాట్లను భక్తుల సౌకర్యాలను పరిశీలించిన గువ్వల రమేష్ రెడ్డి.

చౌడేపల్లి మార్చి ఒకటి మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి దర్శించుకున్నారు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు అనంతరం గువ్వల రమేష్ రెడ్డి మాట్లాడుతూ బోయకొండ గంగమ్మ ఆలయానికి వచ్చే భక్తుల పట్ల స్నేహభావంగా మెలగాలని సిబ్బందికి సూచించారు అదేవిధంగా పారిశుద్ధ చర్యలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు వీటితోపాటు పుష్కరిణి పార్కు వంటి ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచాలని వాటిని మెరుగుపరిచే పనులు చేయించాలని ఆయన అధికారులను కోరారు అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు.



## కుప్పం డిగ్రీ కళాశాలలో ఘనంగా జరుపుకున్న 16 వ వార్షికోత్సవం

కుప్పం మార్చి 1 మనం న్యూస్:ప్పం డిగ్రీ కళాశాల 16వ వార్షికోత్సవానికిగౌరవ అతిధిగా బి సి ఎన్ విద్యా సంస్థల అధినేత బి సినాగరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోకె డి సి నుండి ముగ్గురు మంది విద్యార్థులు మెరిటోరియల్ అవార్డుకుఎంపికవడం మరియు చదువుతో పాటు వివిద రంగాలలోరా ణించటం చాలా ప్రపంచనీయమని విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్స్ మరియు సిబ్బందిని అభినందించారు. కళాశాల వైస్ చేర్మేన్సాగర్ రాజ్ మాట్లాడుతూ 16 సంవత్సరాల్లో ఉన్నత ప్రమాణా)లలోకూడిన విద్యను కుప్పం డిగ్రీ కళాశాల అందిస్తుంది అనటానికిఈ నియోజక వర్గ పరిదిలో ఎన్ ఏ ఏ సి గుర్తింపు పొందటం ఒకనిదర్శనమని విద్యా విధానంలో ప్రతి ఒక్క అవకాశాన్ని తమవిద్యార్థులకు అందించటంలో యాజమాన్యం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకఆహ్వానితురా లుగా విచ్చేసిన ప్రముఖ సింగర్ మరియు యూటూబర్ సమీరా భరద్వాజ్ తన ఆటపా టలతో అందరిని అలరింపజేశారు.కళాశాల పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకునగదు బహుమతి అందజేశారు. విద్యార్థిని విద్యార్థులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు అందరిని ఆకట్టుకున్నాయిఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ శాంతానాగ రాజ్ కె ఈ సివైస్ చైర్మన్సునిల్ రాజ్ , ప్రిన్సిపాల్ సుధారాణిఅధ్యాపకులు మరియు విద్యారులు పాల్గొన్నారు.

## వినాయకస్వామిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ బిఎస్ పాటిల్ కుటుంబ సభ్యులు



పూతలపట్టు కాణిపాకం మార్చి 1మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ది వినాయక స్వామిని ఆదివారం కర్ణాటక రాష్ట్రం లోకాయుక్త జస్టిస్ బిఎస్ పాటిల్ కుటుంబ సమేతంగా వినాయక స్వామిని దర్శించుకున్నారువీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాణిపాకంలో భక్తుల రద్దీ



పూతలపట్టు కాణిపాకం మార్చి 1మనం న్యూస్:శ్రీ స్వయం వరసిద్ది వినాయక స్వామి దేవస్థానం నందు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయక స్వామిని దర్శించుకున్నారువినాయస్వామి ఆలయంలో భక్తుల రద్దీ, ఆదివారం సెలవు దినం కావడంతో క్యూలైన్లో కిక్కిరించిన భక్తులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు

## జపం సాధనవల్ల మనిషి జీవితంపవిత్రమవుతాయి.

▪ పిడుగు కృష్ణమూర్తి.



పీలేరు మార్చి 1 మనం న్యూస్: పీలేరు సదుం రోడ్ లోని శ్రీ ఆదిశంకరాచార్య ఆశ్రమంలో ఆదివారం తిరుపతి వాస్తవ్యులు పిడుగు కృష్ణమూర్తి స్వామిచే సత్సంగ ప్రవచన కార్యక్రమంలో భక్తులనుదేశించి మాట్లాడుతూ జపం ధ్యానం సాధన అంతఃకరణ శుద్ధి మైండ్ ఆలోచనలతో చేస్తే వేదాంతమని భగవంతుని శ్రవణం మననం నిధి ధ్యాస దైవీ లక్షణాలని మనసు మన మాట వినే వరకు సాధన చేయాలని వైరాగ్యం వివేకంతో వస్తుందని. ఏ పని చేసిన సత్యం ధర్మం వివేకంతో చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అన్న ప్రసాద దాతలుగా పీలేరు స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు రాజేంద్ర చారి ప్రసన్న లక్ష్మి దంపతులు వ్యవహరించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రవచన సత్సంగం విని ఆచరిస్తూ సాధన చేస్తామన్నారు.

## శ్రీ సత్య సాయి మందిరంలో టైలర్స్ డే దినోత్సవం ఘనంగా నిర్వహణ



శ్రీకాళహస్తి, మార్చి01,మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మ గుడి లో ఉన్న శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో టైలర్స్ డే దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా సుమారు 20 మంది టైలరింగ్ ని నేర్చుకుంటున్నారని సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమం అనంతరం టైలర్ మాస్టర్ ఎం సరితకు సంస్థ తరఫున చిరు సన్మానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాండురంగయ్య, కమిటీ సభ్యులు మురుగేషన్, సుబ్బయ్య ,లలితమ్మ, సుబ్బమ్మ , వరలక్ష్మిమొదలైన వాళ్ళు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంఈఓ-2 దోర్నాదుల భాస్కర్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం

శ్రీకాళహస్తి రూరల్,మార్చి 01,మనం న్యూస్: తొట్టంబేడు మండల విద్యాశాఖాధికారి-2 గా విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందుతున్న దోర్నాదుల భాస్కర్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన ఉద్యోగ విరమణ పొందుతున్న దోర్నాదుల భాస్కర్ దంపతులకు పూలమాలలు వేసి, శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో శాలువా కప్పి ఆత్మీయంగా సత్కరించారు.ఈ సంద ర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ భాస్కర్ విద్యాశాఖకు చేసిన సేవలను వారు కొనియాడారు. అదేవిధంగా భాస్కర్ వారి శేష జీవితాన్ని ఎంతో సంతోషంగా గడపాలని ఆ తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహ స్తీశ్వర స్వామి అమ్మవార్ల మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు APTF టీచర్స్ అసోసియేషన్ నాయకులు బి ఎన్ మురళీకృష్ణ, పి.డి చంద్రశేఖర్ బి సురేష్ బాబు మధు దిలీప్ కుమార్ హరినాథ్ వెంకటేశ్వర్ రెడ్డి ఆర్ గోపాల్ కె వెంకటాద్రి చెంచు రాజు మన స్వామి మధు పి భాస్కర్ కుమార్ ఉదయ్ కుమార్ సుధాకర్ శ్రీనివాసులు, రిటైర్డ్ ఎంఈఓ బాలయ్య, తొట్టంబేడు మండలం ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మొగరల గణేష్, ఫజల్, మాలతి, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదుకు విచ్చేసిన పరిశీలకులకు ఘన స్వాగతం పలికిన కొమ్మిశెట్టి సుధాకర్.



పీలేరు మార్చి 1 మనం న్యూస్: పీలేరు కు సంబంధించిన జనసేన నాయకులు కొమ్మిశెట్టి సుధాకర్ జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదుకు విచ్చేసిన రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్ కు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు అధికారిక కృష్ణకు కొమ్మిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో భారీఆటో ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వాలు ఓ ప్రభంజనంలా జరుగుతున్నాయని మేము సైతం అంటూ సభ్యత్వాలకు నడుంబిగించామని అన్నారు ఈ కార్యక్రమంలో జనసైనికులు రవి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో పింఛన్ అందజేత



సోమల మార్చి01 మనం న్యూస్: హైదరాబాద్ నగరంలో చికిత్స పొందుతున్న సోమల వాసికి పింఛన్ అందజేసినట్లు తెలుగు మండల అధ్యక్షుడు వరదం మహేంద్ర బాబు ఆదివారం తెలిపారు. ఆయన వివరాల మేరకు సోమల కు చెందిన ఎస్ అమీర్ భాషా గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ ఉన్నారు. ఆయనకు అందాల్సిన వృద్ధాప్యం పింఛన్ ను తెలుగుదేశం నాయకులు ఎంపీడీవో ప్రసాద్ సచివాలయ సిబ్బంది సహాయ సహకారాలతో టెక్నికల్ అసిస్టెంట్ మునిరత్నం హైదరాబాద్ కు వెళ్లి ఆయనకు పెన్షన్ అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.




## వేసవిలో తాగునీటి ఎద్దడిని అరికట్టండి... ఎంపీపీ యుగంధర్ రెడ్డి

▪ - మండల మీట్ సమావేశంలో సర్పంచులకు సన్మానం



చిన్నగొట్టిగల్లు మార్చి1 మనం న్యూస్: ఈ ఏడాది వేసవికాలంలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన చిన్నగొట్టిగల్లులో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తో తప్పనిసరిగా విశిష్ట సంఖ్యను పొందాలని తద్వారా ప్రభుత్వ పథకాలను పొందవచ్చు నని తెలిపారు. ఉద్యానవన అధికారిని ఆసియా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మామిడి కవర్లను సబ్సిడీతో పొందవచ్చునని అన్నారు. వెటర్నరీ డాక్టర్ నవ్య చంద్రిక మాట్లాడుతూ పశుసంపదను పెంచడానికి పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిడిపిఓ ప్రదీప మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుపోషణలతో మెరుగైన సేవలు అందించిన నెల్లుట్లవారి పల్లి అంగన్వాడీలకు ప్రభుత్వం అందించే గౌరవ పురస్కారానికి ఎంపికైనట్టు తెలిపారు. ఏపీఎం సీతారామయ్య మాట్లాడుతూ వెలుగు సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. రెవెన్యూ ఉప తహసీల్దార్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలకు ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రీ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సర్పంచులకు పదవీ కాలం పూర్తయిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ స్వరూప వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సహదేవ రెడ్డి,ఎంఈఓ 2 గోపీనాథ్, ఏపీవో భార్గవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్ రెడ్డి, విద్యుత్ ఏఈ రామ్మూర్తి,వార్డెన్ వెంకటేశ్వర్లు సర్పంచ్ లు సాకిరి భూపాల్, శంకర్ రెడ్డి, కుమారి,మనోహర్, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు విశేష పూజలు



సోమల మార్చి 01 మనం న్యూస్:సోమల సమీపంలోని చిన్న సోమల వద్ద కనుమలో వెలసిన బోయకొండ గంగమ్మకు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ శుద్ధి అనంతరం అర్చక దంపతులు కిరణ్ కుమార్ శ్యామలమ్మలు అమ్మవారికి అభిషేక పూజలు చేశారు. అనంతరం పూలతో విశేషంగా అలంకరించారు. మహా మంగళహారతి సమర్పించారు. పూజకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అమ్మవారి కుంకుమ నిమ్మకాయలు అందజేశారు.

## గొడుగుచింతగోవిందయ్య కు మొల్ల సాహితీ పురస్కారం.



తిరుపతి మార్చి 1 మనం న్యూస్ : విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు ప్రముఖ కవి రచయిత గొడుగు చింత గోవిందయ్య కు శ్రీ మొల్ల మాంబ సాహితీ పురస్కారం అవార్డు ప్రధానం చేశారని ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం చిత్తూరు పట్టణం, కొంగారెడ్డిపల్లి బ్రెయిన్ బాక్స్ అకాడమీ లో కవయిత్రి మొల్ల మాంబ పై జరిగిన కవిసమ్మే ళనం లో ప్రముఖకవి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు గొడుగుచింత గోవిందయ్య కు, చిత్తూరు డి ఆర్వో చేతులమీదుగా అవార్డు అందజేశారు.భారతీయ తెలుగు రచయిత ల సమాఖ్య, ఎం. వి. కేశవ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుపబడిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధి గా చిత్తూరు డి. ఆర్వో. గౌరవనీయులు మోహనకుమార్ విచ్చేసి కవిసమ్మేళ నమ్ లో పాల్గొన్న కవులను, కవయిత్రు లను సత్కరించారు.ఇందులో భాగంగా గోవిందయ్య కవయిత్రి మొల్లమాంబ అని తన కవితను, మొల్ల రామాయణం లోని పద్యలను సభలో గానంచేశారు.మొల్ల సాహితీ వైభవం గూర్చి సాహితీ ప్రియులకు తెలియజేసారు.అతిధులచే మొల్ల సాహితీ పురస్కారం అందుకున్నారు.ఈ కార్యక్రమం లో మద్రిపూడి దేవేంద్ర రావు, నారాయణ స్వామి, ఎర్రయ్య, గోవిందన్. చక్రవర్తి మొదలగు కవులు,పలువురు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.గొడుగుచింత గోవిందయ్యను పలువురు అభినందనలు తెలియజేశారు.

## శివయ్య సేవలో త్రిపుర చీఫ్ మినిస్టర్ మాణిక్ సహా



శ్రీకాళహస్తి,మార్చి 01,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరున్ని ఆదివారం మాణిక్ సహా, చీఫ్ మినిస్టర్ ఆఫ్ త్రిపుర వారు కుటుంబ సమేతంగా దర్శనానికి విచ్చేసి యున్నారు.ఆలయ కార్యనిర్వాహణాధికారి టీ. బాపిరెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.సదరు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి టి .బాపిరెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్లు గుర్రపు శెట్టి, లక్ష్మమ్మ, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపిర్వో రవి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్....

▪ పోగొట్టుకున్న ల్యాప్‌టాప్, బంగారు గొలుసును పోలీసుల అప్పగింత..



రేణిగుంట మనం ఫిబ్రవరి 1.: రేణిగుంట పట్టణంలో ఒక ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు. కడప జిల్లా సి.కె. దిన్నె మండలం బుగలేటిపల్లి గ్రామానికి చెందిన బి. సుధా అనే మహిళ ఈ రోజు మధ్యాహ్నం రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద ఆటో ఎక్కి తిరుపతికి వెళ్లారు. అక్కడ దిగి వెళుతూ హడావుడిలో తన బ్యాగును ఆటోలోనే మరిచిపోయారు. ఆ బ్యాగులో విలువైన ల్యాప్‌టాప్ మరియు బంగారు గొలుసు ఉన్నాయి.ఆటో డ్రైవర్ వెంకటరత్నం రేణిగుంటకు తిరిగి వచ్చిన తర్వాత తన వాహనంలో బ్యాగు ఉన్నట్లు గమనించారు. వెంటనే ఆయన ఆ బ్యాగును తీసుకుని రేణిగుంట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు అప్పగించారు. పోలీసులు సదరు మహిళను గుర్తించి స్టేషన్‌కు పిలిపించారు. డ్రైవర్ అప్పగించిన ల్యాప్‌టాప్ మరియు బంగారు గొలుసును ఆమెకు క్షేమంగా అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ వెంకటరత్నం చూపిన నీతిని, నిజాయితీని పోలీసులు ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి సంఘటనలు సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని పెంచుతాయని వారు పేర్కొన్నారు. తన వస్తువులు తిరిగి దక్కడంతో బాధితురాలు ఆనందం వ్యక్తం చేస్తూ డ్రైవర్‌కు మరియు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మధురమలై అటవీ ప్రాంతంలో చిరుత దాడిలో దూడ మృతి. చౌడేపల్లి మార్చి 1 మనం న్యూస్.



చిరుత దాడిలో దూడ మృతి చెందిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది బాధిత రైతు కథనం మేరకు... మండలంలోని పందిల్లపల్లి పంచాయతీ ముదిరెడ్డిపల్లికి చెందిన గిరికి పశువుల మంద ఉంది ఈ క్రమంలో పశువులను మేత కోసం అడవిలోకి తీసుకెళ్లారు అడవిలోనే పెద్ద ఒక్కిరి వద్ద పశువులు మేస్తుండగా మందపై చిరుత దాడి చేసింది ఈ దాడిలో దూడ మృతి చెందినట్లు రైతు గిరి తెలిపాడు తరచు చిరుత అడవిలోకి వచ్చి పశు సంపదను నాశనం చేస్తోందని ఈ సందర్భంగా రైతు వాపోయాడు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని చిరుత నుంచి పశుసంపదను కాపాడాలని రైతుల కోరుతున్నారు

# శ్రీకాళహస్తి పట్టణంలో గల వన్నెకుల క్షత్రియుల ఆత్మీయ సమావేశం



శ్రీకాళహస్తి,మార్చి 01,మనం న్యూస్:శ్రీకాళహస్తి పట్టణంలోని పొన్నాలమ్మ గుడి కళ్యాణమండపంలో వన్నెకుల క్షత్రియుల ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు వన్నెకుల క్షత్రియుల ఆత్మీయ సమావేశం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు నిర్వహించారు. ఈ సమావేశంలో వన్నే కుల క్షత్రియ నాయకులు మాట్లాడుతూ వన్నెకుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ఆద్వర్యంలో ఈనెల ఎనిమిదో తారీకు ఉదయం తిరుపతిలో జరుగు వన్నెకుల క్షత్రియ యువతి యువకుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేసి మార్గదర్శకంగా ఉండాలని, ఆ సమావేశాన్ని విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. మనమందరం రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల్లో ఉన్నటువంటి మనం ఎన్నికల్లో పార్టీ తప్ప మిగతా అప్పుడు అంతా ఏకతాటిపై ఉండి ఐకమత్యంతో మన కులంలో ఉన్నటువంటి అందరిని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా రేపు రాబోవు రోజుల్లో మన వన్నెకుల క్షత్రియులకు కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని ప్రభుత్వం ద్వారా కూడా స్థలాన్ని, నిధులను సాధించి పూర్తి చేసి అది మన కులస్తులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఐక్యమత్యంతో ఒక రాజకీయమే కాకుండా సామాజిక దృక్పథంతో మన యువకులు బాగా చదువుకొని వారు ముందుకు పోయే విధంగా ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఎనిమిదో తారీకు జరుగుతున్నటువంటి సమావేశాన్ని పార్టీలకతీతంగా అందరూ కూడా విజయవంతం చేసి మనం ఇంకా కూడా ముందుకు పోవాలని కోరారు.అనంతరం వధూవరుల పరిచయ వేదిక సంబంధించినటువంటి పోస్టర్ని ఆవిష్కరించారు. వన్ని కుల క్షత్రియులు ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రెడ్డి వారి గురువారెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రెడ్డి వారి గురవారెడ్డి రాష్ట్ర ఎన్నికల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు మిన్నల్ రవి,తేజోవతి, బాల సుబ్రహ్మణ్యం, మునిరత్నం, నియోజకవర్గం వన్ని కుల క్షత్రియ నాయకులు సత్రవాడ ప్రవీణ్,రామారావు, ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి, వడ్లతంగల్ బాలాజీ రెడ్డి, చెంజి రత్నం రెడ్డి, ఆర్కాడు ముత్తు, జనార్దన్ రెడ్డి, దొరై రాజు రెడ్డి,ముని రెడ్డి, ps పెరుమాళ్ రెడ్డి,సోయిండి ఈశ్వర్ రెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, మస్తాన్ రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి నాగరాజా,గోపాల్ రెడ్డి,చంద్రారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, గుణ, ప్రతాపరెడ్డి, భయ్యా రెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి, శేషాద్రి,మునిరాజా రెడ్డి, శంకర్ రెడ్డి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రాయలసీమ ఎత్తిపోతల పథకాలు

# పూర్తి చేయడానికి చిత్తశుద్ధిలో పని చేయాలి

- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



మదనపల్లి, మార్చి 1,మనం న్యూస్ : రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించడానికి కూటమి సర్కార్ చిత్తశుద్ధితో పని చేయాలని వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా ఆదివారం వైయస్సార్ కడపలో గ్రేటర్ రాయలసీమ వైయస్సార్ సిపి నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరైనారు. ఈ సందర్భంగా రాయలసీమ ప్రాంతం నుండి విచ్చేసిన వైయస్సార్ సిపి నేతలను మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కలిసి మర్యాద పూర్వకంగా పలకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం ఎడారి కాకుండా నంద్యాల జిల్లా పోతిరెడ్డిపాడు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించిన సంగతి తెలిసిందే అన్నారు. ఆదివారం కడపలో గ్రేటర్ రాయలసీమ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులంతా కీలక సమావేశం నిర్వహించడం జరుగుతోందని వివరించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సాధనే ఏకైక ఎజెండాతో ముందుకెళ్లాలనే ఆలోచనలో వున్నట్టు వెల్లడించారు. రాయలసీమను కరవు రక్కసి నుంచి కాపాడాలంటే సాగునీళ్లు అందించడమే ఏకైక మార్గమని, కృష్ణానీళ్లను తీసుకొచ్చి రాయలసీమ భూముల్ని తడపాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తపన పడ్డారని వెల్లడించారు. తండ్రికి తగ్గ తనయుడుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు మాత్రమే అధికారంలో ఉన్నప్పటికీ రాయలసీమతో ప్రతి ఎకరాకు సాగునీళ్లు, అలాగే ప్రతి ఊరికీ తాగునీరు అందించేందుకు ప్రాజెక్టులను నిర్మించేందుకు తీవ్రంగా శ్రమించారని కొనియాడారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం రాయలసీమ సాగు, తాగు నీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైయస్సార్ సిపి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు పాల్గొన్నారు

# రాయలసీమ ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయడానికి చిత్తశుద్ధిలో పని చేయాలి

- నిస్సార్ అహమ్మద్ డిమాండ్



మదనపల్లె, మార్చి 1,మనం న్యూస్.రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేయాలనే డిమాండ్ తో కడపలో గ్రేటర్ రాయలసీమ వైయస్సార్ సిపి నేతల సమావేశం రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించడానికి కూటమి సర్కార్ చిత్తశుద్ధితో పని చేయాలని వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా ఆదివారం వైయస్సార్ కడపలో గ్రేటర్ రాయలసీమ వైయస్సార్ సిపి నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరైనారు. ☐ఈ సందర్భంగా రాయలసీమ ప్రాంతం నుండి విచ్చేసిన వైయస్సార్ సిపి నేతలను మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కలిసి మర్యాద పూర్వకంగా పలకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం ఎడారి కాకుండా నంద్యాల జిల్లా పోతిరెడ్డిపాడు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించిన సంగతి తెలిసిందే అన్నారు. ఆదివారం కడపలో గ్రేటర్ రాయలసీమ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులంతా కీలక సమావేశం నిర్వహించడం జరుగుతోందని వివరించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సాధనే ఏకైక ఎజెండాతో ముందుకెళ్లాలనే ఆలోచనలో వున్నట్టు వెల్లడించారు. రాయలసీమను కరవు రక్కసి నుంచి కాపాడాలంటే సాగునీళ్లు అందించడమే ఏకైక మార్గమని, కృష్ణానీళ్లను తీసుకొచ్చి రాయలసీమ భూముల్ని తడపాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తపన పడ్డారని వెల్లడించారు. తండ్రికి తగ్గ తనయుడుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు మాత్రమే అధికారంలో ఉన్నప్పటికీ రాయలసీమతో ప్రతి ఎకరాకు సాగునీళ్లు, అలాగే ప్రతి ఊరికీ తాగునీరు అందించేందుకు ప్రాజెక్టులను నిర్మించేందుకు తీవ్రంగా శ్రమించారని కొనియాడారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం రాయలసీమ సాగు, తాగు నీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ☐ఈ సమావేశంలో వైయస్సార్ సిపి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు పాల్గొన్నారు ☐



## బిజెపి పార్టీని బలోపేతం చేద్దాం...!

- యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడుపల్లి పృధ్వి
- యువతకు రాజకీయ చైతన్యం కావాలి... బిజెపి మండల అధ్యక్షుడు కిషోర్ కుమార్

చిన్నగొట్టిగల్లు మార్చి 1 మనం న్యూస్: గ్రామస్థాయి నుంచి బిజెపి పార్టీ క్యాడర్ ను బలోపేతం చేయాలని ఆపార్టీ యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడుపల్లి పృధ్వి పార్టీ శ్రేణులను కోరారు . ఆదివారం చిన్నగొట్టిగల్లు పార్టీ కార్యాలయంలో గుడిపల్లి పృధ్వి, మండల అధ్యక్షుడు కిషోర్ కుమార్ ల సంయుక్త ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులుతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుతోనే ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. బిజెపి పార్టీ బలోపేతం కోసం అహర్నిషలుగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశ అభివృద్ధికి యువత వెన్నుదన్నుగా నిలవాలన్నారు. యువతకు రాజకీయ చైతన్యం కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం గుడుపల్లి పృధ్వి కు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో యువజన రాష్ట్ర స్పోర్ట్స్ కన్వీనర్ జీవన్ రాయల్,జిల్లా అధ్యక్షులు పార్ధసారధి తదితరులు పాల్గొన్నారు.




### మదనపల్లి టూ టౌన్ ఎస్ఐ గ

## బాధ్యతలు స్వీకరించిన వి.నాగేశ్వరరావు

మదనపల్లె, మార్చి 1,మనం న్యూస్: ఆప్యాయంగా పలకరించిన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ పిల్లలు మరియు ఆనంద వృద్ధాశ్రమం వృద్ధులు పిల్లలందరి యోగక్షేమములు అడిగి తెలుసుకోవడమే కాకుండా వారికి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేసి అలాగే ఆత్మ సంరక్షణ కోసం ధైర్యంగా ఉండాలని పిల్లలందరికీ తగు జాగ్రత్తలు తెలియజేశారు. అనంతరం పిల్లలందరికీ మాంసాహారపు తినుబండారాలు మరియు కూల్ డ్రింక్స్ అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి ఆయన యొక్క సేవలను కొనియాడి మదనపల్లికి మరింత సేవా కార్యక్రమాలతో బలోపేతం చేయగలరని ప్రార్థించి ప్రత్యేకంగా ఆడపిల్లలకు సంరక్షణ కోసం ఎల్లప్పుడూ కృషి చేసే నాగేశ్వరరావుకి జ్ఞాపికను అందజేసి శాలువతో సత్కరించారు

# *అక్రమాలను తొలగించండి

- అని ప్రశ్నిస్తే టిడిపి నేతలపై ఆరోపణ చేయడం సరికాదు మాజీ సర్పంచ్ నాదముని రెడ్డి*
- అక్రమదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి ఎర్రమరాజు పల్లి గ్రామస్తులు



కార్వేటి నగరం మర్చి 01 మనం న్యూస్...అక్రమాలను తొలగించండి అని ప్రశ్నిస్తే టిడిపి నేతల పై ఆరోపణ చేయడం తగదని మాజీ సర్పంచ్ నాదముని రెడ్డి అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని దిగు ఎర్రమరాజుపల్లి చెందిన బంగారమ్మ ఆక్రమించుకున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారులు నివేదిక అందించి ప్రభుత్వ భూమి బోర్డును ఏర్పాటు చేశారు నిన్నటి రోజున అధికారులు కంచెను తొలగించాలని వెళితే వైసీపీ సానుభూతిపరుల తో కుమ్మక్కై ఆత్మహత్య ప్రయత్నం ఆడారని ఆయన అన్నారు. తాము ఎక్కడ రెవెన్యూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోలేదని అలా ఆక్రమించుకుని ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. అదేవిధంగా నాపై ఆరోపణలు చేసిన బంగారమ్మ ఎర్రమరాజు పల్లి రెవెన్యూ లో 155/1 ,63 దాఖల్లో ప్రభుత్వ చదును చేసి ఆక్రమించుకున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడి గ్రామ ప్రజల సౌకర్యార్థం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

### 600 ఎకరాలలో

## అటవీ దగ్ధం వార్త పూర్తిగా అవాస్తవం

- అటవీ క్షేత్ర అధికారి స్పష్టం

బి.కొత్తకోట మార్చ్ 1 మనం న్యూస్ : 600 ఎకరాల్లో హార్శిలీ హిల్స్ అడవి దగ్ధం అనే శీర్షికతో ఓ వార్త పత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవమని అటవీ క్షేత్ర అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల అనగా ఫిబ్రవరి 26వ తేదీ అర్ధరాత్రి సమయంలో చలిమామిడి బీట్ కు చెందిన హార్శిలీహిల్స్ సెక్షన్ పరిధిలోని హార్శిలీహిల్స్ రిజర్వ్ ఫారెస్ట్ కంపార్ట్మెంట్ నెంబర్ 10 (గట్టుకొండ – ముక్కొండ ప్రాంతం)లో అగ్నిప్రమాదం సంభవించింది.అటవీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎస్.ఐ) నుండి అలర్ట్ సందేశం అందిన వెంటనే,అలాగే స్థానికుల సమాచారం మేరకు సంబంధిత అటవీ సిబ్బంది సూరప్పగారిపల్లె గ్రామస్తులతో కలిసి తక్షణమే స్పందించి 26వ తేదీ అర్ధరాత్రి నుంచే నిరంతరంగా శ్రమించి 27వ తేదీ ఉదయం తొలివేళల్లో అగ్నిని పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చామన్నారు.ఈ అగ్నిప్రమాదం కారణంగా సుమారు 10–15 హెక్టార్ల అటవీ ప్రాంతం మాత్రమే ప్రభావితమైందన్నారు.మంటలు ప్రధానంగా ఎండిపోయిన ఆకులు మరియు ఎండిన బోద గడ్డికే పరిమితమై ఉండగా,వన్యప్రాణులకు ఎటువంటి నష్టం కలగలేదన్నారు.అలాగే ముఖ్యమైన పచ్చని అటవీ వృక్షసంపదకు కూడా ఎలాంటి హాని జరగలేదని,సంబంధిత అటవీ సిబ్బంది సకాలంలో స్పందించి,గణనీయమైన కృషితో అగ్నిని అత్యల్ప సమయంలోనే పూర్తిగా ఆర్పివేశారు.అయితే,ఈ ఘటనకు సంబంధించి ఓ పత్రికలో ప్రచురితమైన ప్రతికూల వార్తా కథనాలు పూర్తిగా అతిశయోక్తిగా,వాస్తవాలకు విరుద్ధంగా మరియు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయన్నారు.తగిన ధృవీకరణ లేకుండా ఈ వార్తలు ప్రచురించబడినట్లు కనిపించుచుండగా,అవి అనవసరంగా ప్రజల దృష్టిని మళ్లించే విధంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

## ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని గారిని పరామర్శించిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు



చిత్తూరు:గౌరవ చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు ఆదివారం చిత్తూరులో చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని గారిని పరామర్శించారు. నాని గారు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవకు అంకితం కావాలని తాను కాంక్షిస్తున్నట్లు ఎంపీ తెలిపారు.

## శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి నిర్లక్ష్యం ఆరోపణలు మార్గమధ్యంలోనే 108 అంబులెన్స్‌లో ప్రసవం



శ్రీకాళహస్తి,మార్చి 01,మనం న్యూస్: వెంకటగిరి శివారు ప్రాంతం ఆంజనేయపురం గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళ రెండో ప్రసవం కోసం శనివారం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యింది. ఆసుపత్రి సిబ్బంది అన్ని పరీక్షలు నిర్వహించిన తర్వాత ప్రసవం కష్టం అని, తల్లి లేదా బిడ్డ ఎవరైనా ఒకరే బ్రతికే అవకాశం ఉందని కుటుంబ సభ్యులకు తెలిపారు.దీంతో ఆమెను తిరుపతి మహిళా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేస్తూ, వెంటనే 108 ఎమర్జెన్సీ సర్వీసులు సిబ్బందికి సమాచారం అందించారు.ఏరియా ఆసుపత్రి నుంచి బయలుదేరిన 108 అంబులెన్స్ మార్గమధ్యంలో మేర్లపాక టోల్ గేట్ సమీపానికి చేరుకోగానే గిరిజన మహిళకు ప్రసవ వేదనలు పెరిగాయి. అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి అంబులెన్స్‌లోనే సురక్షితంగా మగ బిడ్డకు జన్మనివ్వించారు.తల్లి–బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండటంతో, 108 సిబ్బందికి గిరిజన దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది వైఖరిపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## మనవాల శ్రీ రాజుకు మొల్ల సాహిత్య అవార్డు ప్రధానం




తిరుపతి మార్చి 1 మనం న్యూస్ : ప్రముఖ రచయిత, కవి, పాత్రికేయుడు, యూట్యూబ్ హీరో గా రాణిస్తున్న మన వాల శ్రీ రాజు కవయిత్రి మొల్ల సాహితీ అవార్డు ను అందుకున్నారని ఒక ప్రకటనలో తెలిపారు . భారతీయ రచయితల సమాఖ్య అధ్యర్యంలో ఆదివారం చిత్తూరు నగరంలో బ్రెయిన్ బాక్స్ అకాడమీ ప్రాంగణం లో జరిగిన మొల్ల జాతీయ కవిసమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాజు కవయిత్రి మొల్ల గురించి కవిత్వం చదివి వినిపించారు. అనంతరం సత్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమం లో చిత్తూరు డీఆర్వో మోహనకుమార్, డాక్టర్ మర్రిపూడి దేవంద్ర రావులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీని బలోపేతం చేద్దాం...!

- యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడుపల్లి పృధ్వి
- యువతకు రాజకీయ చైతన్యం కావాలి...
- బిజెపి మండల అధ్యక్షుడు కిషోర్ కుమార్



చిన్నగొట్టిగల్లు మార్చి 1 మనం న్యూస్: గ్రామస్థాయి నుంచి బిజెపి పార్టీ క్యాడర్ ను బలోపేతం చేయాలని ఆపార్టీ యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడుపల్లి పృధ్వి పార్టీ శ్రేణులను కోరారు . ఆదివారం చిన్నగొట్టిగల్లు పార్టీ కార్యాలయంలో గుడిపల్లి పృధ్వి, మండల అధ్యక్షుడు కిషోర్ కుమార్ ల సంయుక్త ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులుతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుతోనే ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. బిజెపి పార్టీ బలోపేతం కోసం అహర్నిషలుగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశ అభివృద్ధికి యువత వెన్నుదన్నుగా నిలవాలన్నారు. యువతకు రాజకీయ చైతన్యం కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం గుడుపల్లి పృధ్వి కు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో యువజన రాష్ట్ర స్పోర్ట్స్ కన్వీనర్ జీవన్ రాయల్,జిల్లా అధ్యక్షులు పార్ధసారధి తదితరులు పాల్గొన్నారు.